

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2026కు
# సన్నద్ధంగా ఉండండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

మిగతా 4లో...

ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 24-12-2025
పేజీలు : 7

# నెరవేరని సొంతింటి కల



**వరంగల్, డిసెంబరు 23:**

పేద వారి సొంతింటి కల కలగానే మిగులుతోంది. ఇంటి స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని, స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేనివారికి ఐదు లక్షలను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. నగరంలో వేలాది మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మంజూరు కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునేవారిని ఎల్-1, అసలు స్థలం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎల్-2 కేటగిరీగా విభజించారు. ఇంటి స్థలం లేని పేదలు 28 వేల మంది ఎల్-2 కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయలేదు. ఈ కేటగిరీలో లబ్ధిదారులకు ఇచ్చేందుకు పద్మనగర్‌లో 660 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించారు. లబ్ధిదారులను ఎంపిక చేయలేదు. ఇళ్లను ఎప్పుడు కేటాయిస్తారోనని దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్నారు.

## అనుకున్న సమయానికి మేడారం
# పనులన్నీ పూర్తి చేస్తాం

- తాత్కాలిక పనులు కాకుండా శ్వాశత పనులను చేపట్టాం
- 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండానే పనులు పూర్తి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఏటూర్ నాగారం డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :
మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో...




## మీ డబ్బు- మీ హక్కు ప్రత్యేక
# అవగాహన కార్యక్రమం

పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

మిగతా 4లో...

# అనుకున్న సమయానికి మేడారం పనులన్నీ పూర్తి చేస్తాం

**తాత్కాలిక పనులు కాకుండా శ్వాశత పనులను చేపట్టాం-200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండానే పనులు పూర్తి**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**







**ఏటూర్ నాగారం డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మొక్కిన మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు పొందుతున్నారని తెలిపారు. మంగళవారం రాష్ట్రమంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను , సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, క్యూ లైన్ నిర్మాణ పనులను, గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణ పనులను , ఆలయ ఫ్లోరింగ్ పనులను , ఆలయ ప్రహరీలో వెదురు బొంగు మాదిరిగా ఉన్న స్తంభాలను,మేడారంలో చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్.టి.సి. బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి కూలంకశంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు , రాత్రి నిర్మాణ పనులు , సివిల్ వర్క్స్ , గద్దెల చుట్టూ గ్రిల్స్ , ప్రాకారం బయటి వైపు సీసీ రోడ్లను పనులు డిసెంబర్ 31వ తేదీ లోపు , ఇతర పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. ప్రధాన ద్వారం పనులు కూడా జనవరి 5వ తేదీ లోపు పూర్తిచేయాలని అధికారులు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణం గద్దెల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా త్వరితగతిన లైటింగ్ పనులను పూర్తి చేయాలని రహదారికి ఇరువైపులా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని , గద్దెలకు చేరుకునే హరిత వై జంక్షన్ నుంచి గద్దెల ప్రాంగణం వరకు సెంట్రల్ లైటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. జాతర సమయంలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రతిపాదికన వాటర్ ట్యాంకులను నిర్మించాలని అధికారులు పనులను విభజన చేసుకొని సకాలంలో నిర్దేశించిన గడువులోపు పూర్తి ఆదేశించారు.జాతరకు వచ్చే అన్ని రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని, ఐటిడిఏ ఆద్వర్యంలో తాత్కాలిక పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా , శాశ్వత అభివృద్ధి పనులకే ప్రాధాన్యతకి ఇవ్వాలని , సుందరీకరణ కూడలిలో గ్రాస్ ప్లాంటేషన్ పనులు , రహదారికి ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను నాటించాలని అన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు వచ్చే జాతర కు సంబంధించిన కార్యక్రమాలు ప్రభుత్వం బ్రహ్మాండంగా నిర్వహిస్తుందని గతంలో కంటే కూడా 200 శాతం భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది అన్నారు.అధికారులు పట్టుదలతో 31వ తేదీ లోపు పనులను పూర్తి చేయాలని, భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యం లో పోలీస్ శాఖ ఆర్ అండ్ బి అధికారులు సమన్వయం లో పని చేయాలని, వన దేవతల ఆశీసుల తో పనులు సాఫీగా సాగుతున్నాయని మంత్రి అనసూయ సీతక్క అన్నారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాతరను విజయవంతం చేయాలని ఎంపీ బలరాం నాయక్ అన్నారుఅనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడే విధంగా గద్దెల ప్రాంతంలో పాలరాతి శిల్పాలచే పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, తక్కువ సమయంలో 100 శాతం పని చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. చిన్న చిన్న అవాంతరాలు కలుగుతున్నప్పటి వచ్చే సంవత్సరం జనవరి 5 వ తేదీ లోగా పనులు పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రులు, ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తున్నామని, అమ్మవార్ల దీవెనలు ప్రతి ఒక్కరిపై, దేశంపై ఉండాలని అన్నారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులను దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ పనులు ఎంతగానో ఆకట్టుకోనున్నాయని, నిస్వార్థంగా దైవ కార్యక్రమాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గద్దెల ప్రాంతాలలో విశాలమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయడంతో రోడ్డు విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా 29 ఎకరాల భూసేకరణ చేపట్టి పనులు పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడుతూ పనులను చేపట్టామని, పాలరాతి శిల్పాలు ఇతర ప్రాంతాల నుండి తీసుకు రావడం కారణంగానే ఆలయ పునరుద్ధరణ పనులు కొంత ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. పాలరాతి శిల్పాలపై గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా రూపొందిస్తున్నామని, అమ్మవార్ల దయతో సకాలంలో పనులు పూర్తి అవుతాయని అభిప్రాయపడ్డారు. రాబోయే తరాల వారికి అమ్మవార్ల చరిత్రలు తెలిసే విధంగా శిల్పాలను ఏర్పాటు చేస్తున్నామని, స్వస్తిక్ ఏర్పాటు విషయంలో గిరిజనుల సాంప్రదాయ ప్రకారంగా ఏర్పాటు చేస్తున్నామని దీనిపై ఎవరు రాద్ధాంతం చేయవద్దని కోరారు. పకృతి దైవాలుగా భావించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు ల గొట్టు , గోత్రాల ప్రకారం పనులు చేస్తున్నామని, తామంతా ఒక టీం గా పనిచేస్తూ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రతి గడప గడప నుండి భక్తులు వచ్చి అమ్మవార్ల దీవెనలు పొందాలని కోరుతూ, జాతర విశిష్టతపై పాత్రికేయులు సైతం ప్రచారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలతో పనులు చేపట్టడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



**వరంగల్ సిటీ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో వితంతువులకు మరియు వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. సోమవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ కొత్తపేట గ్రామంలోని క్రీస్తురాజు చర్చి, తెలుగు బాప్టిస్ట్ సంఘంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వితంతువులకు మరియు వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ జన్ను షీభారాణి అనీల్ కుమార్ హాజరై మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ సందర్భంగా దివ్యాంగుల సంఘం నుండి అజీమ్ మతాలకు అతీతంగా ముందుకు వచ్చి చీరలు పంపిణీ చేయడం సంతోషకరం అన్నారు. వీరిని చూసి సమాజంలో సకలాంగులు కూడా ఆదర్శంగా తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర అధ్యక్షులు అజీమ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎండి అజీమ్ మాట్లాడుతూ తెలంగాణలోని క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్, రాష్ట్ర కోశాధికారి బైల గోపి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివి మంచి మార్కులు సంపాదించాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఫైనల్ ఎగ్జామ్స్ లో మంచి ఫలితాలు సాధించాలని వరంగల్ జిల్లా డిఈఓ రంగయ్య నాయుడు అన్నారు. మంగళవారం గీసుగొండ మండలంలోని ధర్మారం ఉన్నత పాఠశాలను డీఈఓ రంగయ్య నాయుడు, ఏఎంఓ సుజన్ తేజ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులైన ఎండి జలీల్ తో పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు, పాఠశాల సంబంధిత కార్యక్రమాలతో పాటుగా లిప్ సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా సంభాషిస్తూ సిలబస్ మరియు వారి రోజువారి కార్యచరణ ప్రత్యేక తరగతులకు సంబంధించిన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడంతో పాటు వార్షిక పరీక్ష పరీక్షలకు సంబంధించి మంచి మార్కుల కోసం ప్రణాళిక బద్ధంగా చదివి, ఉన్నతంగా స్థిరపడాలని, ముఖ్యంగా ఫోనుతో కాలక్షేపం చేయకుండా ఎటువంటి దురాలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో ఉండి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఏఎంఓ సుజన్ తేజ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఎంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులను మీరు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సూరయ్య, నజీరుద్దీన్, కుమారస్వామి, మల్సూర్, సీతారాములు, భారతి మరియు నగదర్, ప్రసాద్, ఇందిర పాల్గొన్నారు.



# టి.ఎస్.యు.టి.ఎఫ్ రాయపర్తి మండల నూతన కమిటీ ఎన్నిక

**-రాయపర్తి మండల అధ్యక్షునిగా గొడిశాల మల్లేశం**

**- ప్రధానకార్యదర్శిగా గుస్క శశిధర్**

**రాయపర్తి, డిసెంబర్ 23, ప్రజా జ్యోతి::** టి.ఎస్.యు.టి.ఎఫ్ రాయపర్తి మండల అధ్యక్షునిగా గొడిశాల మల్లేశం, ప్రధానకార్యదర్శిగా గుస్క శశిధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాయపర్తి మండల మహాసభలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ రాయపర్తి మండల అధ్యక్షునిగా గొడిశాల మల్లేశం, ప్రధానకార్యదర్శిగా గుస్క శశిధర్, ఉపాధ్యక్షులుగా ఎం.సుధాకర్, జ్యోప్స్న, కోశాధికారిగా ఇ.కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా కరుణాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ తమను ఏకీగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృత్జతలు తెలియజేశారు. మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ చురుకైన పాత్ర పోషిస్తున్నదని, ఇక ముందు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. పెండింగ్ బిల్లులు, డి.ఎ. లను విడుదల చేయాలని, పి.ఆర్.సి ని తక్షణమే





ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం టి.ఎస్.యు.టి.ఎఫ్ పోరాడుతున్నదని తెలిపారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయుల టెట్ వివాదాన్ని పరిష్కరించడానికి సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తేదీ 24.12.2025 న నర్సంపేటలో జరిగే జిల్లా విస్తృత కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సంతోష్, సువర్ణ గ్రేస్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# హిందువులను అంతమొందించే జీహాదీ కుట్రలు ఇక సాగవు

**ఓ హిందూ మేలుకో**

**ఏటూర్ నాగారం డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న హత్యాకాండ, ఇటీవల దీపు చంద్ర కిరాతక హత్యను ఖండిస్తూ మతోన్మాద జీహాదీ గుండాలకు వ్యతిరేకంగా.. విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఏటూరునాగారం కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించి హిందువులను కాపాడండి కాపాడుకుందాం అనే నినాదాలతో బంగ్లాదేశ్ జిహాదీల దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ సుంకరి ప్రవీణ్ ఏటూరు నాగారం మండల సంయోజక్ వద్ది నరేష్ వినుకొల్లు చక్రవర్తి,కార్యదర్శి నవీన్ , పవన్ ,రాజు కుమార్, రాజశేఖర్, జనార్ధన్ జగన్, నరేష్, శ్రీను, రామకృష్ణ, దుర్గారావు శివ వాజేదు మండల బజరంగ్ దళ్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



# బీసీఐ ప్రజ్వల్ ఎఫ్పిసిఎల్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**సంగెం,డిసెంబర్23(ప్రజాజ్యోతి):** భారతదేశ 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పార్లమెంటులో రైతులకు ప్రత్యేక చట్టాలు కల్పించాలని పియు మేనేజర్ ఆయేషా అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల చట్టాల కోసం రైతుల హక్కుల కోసం వారి రైతులకు ప్రత్యేక చట్టాలు ఉంటే వారికీ కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పతకాలు పొందడం వారి జీవనోపాధి అభివృద్ధి చేసేలా కృషి చేసారని అన్నారు.భారతదేశానికీ వెన్నె ముక్కల వున్నా రైతులను గౌరవించడం అభివృద్ధి శ్రేయసునూ ఆకాంక్షించడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు సంస్థ కార్యకర్త నాగరాజు మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణలో భాగంగా ఐపీఎం పద్ధతుల గురించి చెప్పి ఒక దయాగ్రమ్ వేసి సాంప్రదాయ జీవ భౌతిక యాంత్రిక రసాయనక పద్ధతుల గురించి చెప్పి ఈ పద్ధతులను వాడుకుంటూ వ్యవసాయం చేసినట్లయితే రైతులకు సాగు ఖర్చులు తగ్గి ఆర్థికంగా లాభం వస్తుందని చెప్పి అదేవిధంగా జీవవైవిధ్యానికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందన్నారు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజ్వల సంస్థ రైతులకు కూలీలకు వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు కావలసిన సలహాలు సూచనలు ఇస్తూ రైతులు సాంప్రదాయ సాగు పద్ధతులపై శిక్షణలు ఇస్తూ సేంద్రియ ఎరువుల ఉత్పత్తులు తయారు చేసుకునే మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ వారు



తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ వ్యవస్థని బలోపేతం చేస్తూ సహాయపడుతుంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ ఉత్పత్తులు స్టాల్ ఏర్పాటు చేసి దానిలో వర్మి కంపోస్టు సిటీ కంపోస్టు జీవామృతం వేస్ట్ డీకంపోజర్ వర్మీ వాష్ కంపోస్ట్ టీ నీమస్త్రం వావిలాకు కషాయం ట్రైకోడెర్మా, ప్రజ్వల్ సంస్థ రాయితీతో అందిస్తున్న పిపిఈ కిట్లు జిగురు అటలు లింగాకర్షణ బుట్టలు స్ప్రెమ్ అప్లికేషన్ కిట్లు ఈ స్టాల్ లో ఉంచి రైతులకు వీటి గురించి చెప్పడం జరిగింది.అదేవిధంగా ఒక నాటిక రూపకంలో పురుగుమందుల కలర్ కోడ్స్ వాటి విషకారిణి పైన ఫర్టిలైజర్ షాప్ షాపులో జరిగే సంభాషణ గురించి పురుగుమందుల విష ప్రభావాల గురించి ఈ నాటిక రూపకంలో రైతులకు చెప్పడం జరిగింది ఆ తర్వాత జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ రైతులతో ప్రజా ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించి ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టెక్నికల్ కోఆర్డినేటర్ సాదిక్ పాషా,గవిచర్ల సర్పంచ్ భాషిపాక సదయ్య,ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్,వార్డ్ మెంబర్లు పంచాయతీ సెక్రటరీ శరత్ కుమార్,కార్యకర్తలునాగరాజు,శ్రవణ్,రమాదేవి,అనిల్,రాజు,స్వర్ణ లావ, సంగీత,జ్యోతి,రాజేందర్,భవాని కూలీలు తదితరులు పాల్గొన్నారు

# తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడిని పరామర్శించిన కార్యదర్శి

**ఇటీవల బైక్ ప్రమాదం, ఆసుపత్రిలో చికిత్స**



**ఖానాపూర్/డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కుడికాలు విరగడంతో వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మంగళవారం తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గొంది నాగేశ్వరరావు పరామర్శించారు. ప్రమాద గాయాలనుంచి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంది నరసయ్య, కిరణ్, ఉపేందర్ ఉన్నారు.ద

# గృహ యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలి

**- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి**

**- నగర పాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలి**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**డివిజన్లోని గృహ యజమానులు తమ ఆస్తి, నల్లా, చెత్త పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ పన్నులను సకాలంలో చెల్లించి మహానగర పాల సంస్థకు సహకరించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. మంగళవారం 40 వ డివిజన్లోని ఉర్సు డి కె నగర్ లో కార్పొరేటర్ రవి వార్డ్ ఆఫీసర్ నోటంకి ప్రవీణ్, బిల్ కలెక్టర్ రాజ్ కుమార్ తో కలిసి ఇంటి యజమానులతో సమావేశపరిచి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. డివిజన్లో పేరుకుపోయిన పన్నుల బకాయిలను వెంటనే చెల్లించాలని లేనిచో రెండు దఫాలుగా చెల్లించినట్లయితే నగరాభివృద్ధికి తోడ్పాటు అందించిన వారవుతారని ఆయన అన్నారు. డివిజన్ ప్రజలందరు పూర్తిస్థాయిలో పన్నులు చెల్లించినచో మన డివిజన్ కు ఎక్కువగా నిధులు వస్తాయని ఆయన అన్నారు. డీకే నగర్ కాలనీలో అభివృద్ధి కొరకు ప్రజా ప్రతినిధులను అధికారులను అడిగే అవకాశాలు ఉంటాయన్నారు. ఇట్టి సమావేశంలో వార్డ్ ఆఫీసర్ నోటంకి ప్రవీణ్, బిల్ కలెక్టర్ రాజ్ కుమార్, డి కె నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుండె రాజు, కార్యదర్శి పోలెపాక మల్లేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కరీమాబాద్ విద్యార్థిని ఎంపిక

**వరంగల్ సిటీ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**జాతీయ స్థాయి 51వ జూనియర్ బాలికల కబడ్డీ క్రీడలకు నగరంలోని కరీమాబాద్ విద్యార్థినీ ఉరుకొండ సంజన ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో కబడ్డీ క్రీడలో అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఆడే తెలంగాణ జట్టులో స్థానం సంపాదించుకుంది. చిన్నప్పటినుండి నిరంతరం కృషి పట్టుదలతో సాధన చేస్తూ



ఉపాధ్యాయులు మరియు కోచ్ అత్తార్ ఇనాయత్ సలహాల మేరకు నిరంతరం సాధన వల్ల జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సంపాదించినందుకు వరంగల్ కబడ్డీ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఇలాగే భవిష్యత్ లో ఎన్నో విజయాలను సొంతం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇండియాకు ప్రాతినిధ్యం వహించాలని ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఖిలా వరంగల్ మండల కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మీర్జా ఇనాయత్, మండల ప్రెసిడెంట్ నారాయణ, శ్రీకాంత్, శ్రవణ్ మరియు వరంగల్ కబడ్డీ అసోసియేషన్ కోరింది.


# స్వచ్ఛ సర్వేక్షణ్ 2026 కు సన్నద్ధంగా ఉండండి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- శానిటేషన్, ఎస్ డబ్ల్యు ఏం అధికారులు, ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో సమావేశం**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** స్వచ్ఛ సర్వేక్షణ్ - 2026 కు సన్నద్ధంగా ఉండాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ - 2026 ప్యారామీటర్ ల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ - 2026 కు సంబంధించిన ప్యారామీటర్ల పై ఆయా విభాగాలకు చెందిన అధికారులు సిబ్బందికి సంపూర్ణ అవగాహన అవసరం అని శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్,విప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలకు చెందిన విభాగాలు ప్యారా మీటర్ ల లోని వారికి సంబంధించిన అంశాలపై పట్టు సాధించినపుడే ఆ సెక్టార్ నుండి ఎక్కువ గణనలు (మార్కులు) పొందే అవకాశం ఉంటుందని, ఆ దిశగా సిబ్బంది అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మహేందర్, మాధవి లత, సానిటరీ సూపర్ వైజర్ లు నరేందర్, గోల్కొండ శ్రీను, భాస్కర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఆస్కి ప్రతినిధి రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# జెత్రం తండా అభివృద్ధికి సహకరించాలి

**సర్పంచ్ స్వప్న విజయ్ నాయక్**



**రాయపర్తి డిసెంబర్ 23 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జేతురం తండా స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి స్వప్న విజయ్ నాయక్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ నాయక్ మంగళవారం తొర్రూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేతురాము తండా గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

# మీ డబ్బు- మీ హక్కు ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 ( ప్రజాజ్యోతి ) :** భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, తెలంగాణ ఆదేశాల మేరకు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమన్వయంతో "మీ డబ్బు %-% మీ హక్కు" అంశంపై ప్రత్యేక అవగాహన, క్లెయిమ్ సెటిల్మెంట్ శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. బ్యాంకులు, బీమా సంస్థల వద్ద పెండింగ్లో ఉన్న అనాధరించబడిన డిపాజిట్లు, బీమా మొత్తాలు, ఇతర ఆర్థిక ఆస్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే వాటి పరిష్కారాన్ని సులభతరం చేసే ప్రధాన ఉద్దేశ్యముగా ఏర్పాటు చేసిన..ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ డిపాజిట్లు, బీమా క్లెయిమ్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు తదితర అనాధరించబడిన ఆర్థిక ఆస్తులకు సంబంధించి హక్కుదారులు, చట్టబద్ధ వారసులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా సంస్థలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమ కాలంలో బ్యాంకు అధికారులు ప్రజలకు పూర్తిస్థాయిలో సహకారం అందించి, గరిష్టంగా క్లెయిమ్ల పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చాలా కాలంగా ఖాతాల్లో లావాదేవీలు లేకపోవడం వల్ల కోట్ల రూపాయల విలువైన నిధులు బ్యాంకులు మరియు బీమా సంస్థల వద్ద అనాధరించబడిన నిధులుగా నిల్వ ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత ఖాతాలతో పాటు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఖాతాలు కూడా ఈ కోవలోకి వస్తున్నాయని, సంబంధిత శాఖల అధికారులు బ్యాంకులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కారం సాధించాలని సూచించారు. ఈ శిబిరంలో ఎల్.ఐ.సి సహా పలు బ్యాంకులు, బీమా సంస్థలు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి, అనాధరించబడిన




డిపాజిట్లు, బీమా క్లెయిమ్లపై సమగ్ర సమాచారం అందించాయి. క్లెయిమ్ విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియలను వివరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయగా, క్లెయిమ్ దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో ఉంచారు. ప్రజలు తమ గుర్తింపు పత్రాలు, ఖాతా వివరాలతో కౌంటర్లను సంప్రదిస్తే అవసరమైన సమాచారం సులభంగా పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొంత మంది ఖాతాదారులకు క్లెయిమ్ పరిష్కార పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనియన్ బ్యాంక్ తరపున 32 లక్షల రూపాయలు, వివిధ బ్యాంకుల ద్వారా 28 లక్షల రూపాయలు మొత్తం 60 లక్షలు రూపాయలు ఇప్పటివరకు సెటిల్ చేసినట్లు ఎల్.డి.ఎం మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి. చారి చీఫ్ మేనేజర్, ఎస్.ఎల్.బి.సి, హైదరాబాద్ ఎస్. గోమతి, ఏజిఎం ఆర్బీఐ ఆశాలత, ప్రాంతీయ మేనేజర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శ్రీ మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్బీ వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు, ప్రజలు హాజరయ్యారు.

# నిబంధనలు ఉల్లంఘించి పట్టపగలే ఇసుక డంపింగ్

**- క్వారీలను రద్దు చేయాలని ఆదివాసి సంఘాల డిమాండ్**

**- స్థానిక తాసిల్దారకు వినతి పత్రం అందజేత**

**వెంకటాపురం,డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పట్టపగలే యదేచ్ఛగా ఇసుక డంపింగ్ చేస్తున్న ఇసుక క్వారీలను రద్దు చేయాలని మంగళవారం ఆదివాసీ సంఘాల నాయకులు స్థానిక తహశీల్దార్ వేణుగోపాలకు వినతి పత్రాన్ని అందించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గిరిజన సహకార సంఘాల సొసైటీలకు ఒంటిచింతల,అబ్బాయి గూడెం,ముర్రవానిగూడెం,వీరభద్రవరం గ్రామాలకు ఇసుక క్వారీలు మంజూరు అయినా పీసా చట్టం నిబంధనల ప్రకారం స్థానిక ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని బైలా నిబంధనలు తెలుపుతున్న అందుకు విరుద్ధంగా రేసింగ్ కాంట్రాక్టర్లు అధికారుల అండదండలతో క్వారీలనుండి పట్టపగలే భారీ యంత్రాలతో ఇసుకను దంపు చేస్తున్న విషయాన్ని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించడం లేదని అన్నారు.ఈ విషయంలో స్థానిక రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో ఉండడం వల్లనే అక్రమ గ్రావెల్ గాని,ఇసుక డంపింగ్ గానీ నిర్వహిస్తున్నారని ఆరోపించారు.గిరిజన సహకార సొసైటీలకు మంజూరైన ఇసుక క్వారీలను బైల ప్రకారం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని,అలాగే చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా ఇసుకను డంపింగ్ చేస్తున్న క్వారీలపై విచారణ జరిపి తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించని పక్షాన ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అక్రమ క్వారీలను అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు,గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధబోయిన సర్వేశ్వరరావు,గోండ్ వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి కూచింటి చిరంజీవి,తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత సోమరాజు,తాటి లక్ష్మణరావు,పూనెం మునేశ్వరరావు,ఉండం రామచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంటకు నీరు అందిస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి

**ప్రజాజ్యోతి రేగొండ డిసెంబర్ 23:** రేగొండ మండలం రామన్నగూడెం(ఆర్జీ) తండాకు చెందిన అజ్మీర రుప్లా నాయక్ (75) పొలంలో మోటారు ఆన్ చేసి నీరు పెట్టే క్రమంలో అకస్మాత్తుగా విద్యుత్ షాక్కు గురయ్యాడు.ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుని కుటుంబాన్ని సర్పంచ్



రవళిక వీరునాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 23 :**
ఈనెల 25న నిర్వహించే తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళిజిల్లా ప్రధాన కార్యదర్శిజనగాం కర్ణాకర్ రావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ వుగ్గిలి ఉమామహేశ్వరరావు ఎస్సీసీఎల్ భూపాలపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ లు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21 న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తేజస్వి గాంధీ జూనియర్ కళాశాలలో సమావేశం జరుపుకోవడం జరిగిందని. ఈ సమావేశం లో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవాలని నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా 25 న భూపాలపల్లి తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వున్న స్థానిక ఎమ్మెల్యే మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని అందరూ



హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ, సింగరేణి, ఆర్టీసీ అన్ని కార్పొరేషన్ ల జిల్లా పెన్షనర్స్ రిటైర్డ్ పెర్సనల్ సోదర సోదరీమణులను ఆహ్వానిస్తున్నామనిసంబంధిత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యవర్గ సభ్యుల ఎంపిక కార్యక్రమాన్ని విజయవంతం చెయాలని విజ్ఞప్తి చేశారు.

# పారిశుద్ధ్య సిబ్బంది శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నాం

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలిసి స్వెట్టర్ లు పంపిణీ చేసిన మేయర్**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**
పారిశుద్ధ్య సిబ్బంది శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్ల అందజేత కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని పారిశుధ్య సిబ్బందికి స్వెట్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, చలి కాలంలో రక్షణ కోసం ప్రతి సంవత్సరం స్వెట్టర్ లను అందజేస్తున్నామని అన్నారు. అంతే కాకుండా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రైవేట్ ఆసుపత్రుల సమన్వయంతో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి సాధారణ పరీక్షలతో పాటు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకొంటున్నామని అన్నారు. వర్షాకాలంలో రెయిన్ కోట్ లతో పాటు వేసవి కాలంలో క్యాప్ లను చలి కాలంలో స్వెట్టర్లను అందజేస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది




వ్యక్తిగత రక్షణకు పిపిఈ కిట్ లను కూడా అందజేస్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పర్వదినంను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేక్ ను మేయర్, కమిషనర్ లు సంయుక్తంగా కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బయో కంపోస్ట్ యూనిట్ లను సమర్థవంతంగా నిర్వహించాలి

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**- బాలసముద్రం నయీం నగర్ ప్రాంతాల్లో బయో కంపోస్ట్ యూనిట్ పరిశీలన**

**- వెహికల్ షెడ్ ను ప్రొఫెషనల్ గా తీర్చిదిద్దాలి**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):**
బయో కంపోస్ట్ యూనిట్ లను సమర్థవంతంగా నిర్వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం హన్మకొండ పరిధి బాల సముద్రం, నయీం నగర్ లో గల బయో కంపోస్ట్ యూనిట్ లను ఇదే ప్రాంతంలో జీ డబ్ల్యూ ఎం సి నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ లో వాహనాలకు మరమత్తులు వెంటనే చేపట్టాలని వెహికల్ షెడ్ ను ప్రొఫెషనల్ గా తీర్చిదిద్దాలని ఇందుకు సంబంధించిన మార్పు వారంలోగా కనిపించాలని, మరమత్తుల కోసం షెడ్ కు వచ్చే వాహనాలు ఒక వైపు, వర్కింగ్ వాహనాలు ఒక వైపు, హెవీ వాహనాలు ఒక వైపు, జే సి బి లు ఒక వైపు ఉండేలా చూడాలని కమిషనర్ అన్నారు. బయో కంపోస్ట్ యూనిట్ లలో ఎప్పటికప్పుడు ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచుతూ వెళ్లాలని తయారు చేసిన కంపోస్ట్ (మెన్యూర్) ను విక్రయించాలని ఇందుకోసం ప్రొఫెషనల్ గా ప్యాక్ చేసి దానిపై జీడబ్ల్యూఎంసి ఎంబ్లం (ముద్ర) ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ లు మహేందర్, మాధవి లత, డి ఈ కార్తీక్ రెడ్డి, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఏ ఈ లు సంతోష్, ఫణి సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రామ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

**పలిమెల డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో పోగొట్టుకున్న




మొబైల్ ను ఎస్ఐ రమేష్ ఆధ్వర్యం లో మంగళవారం రోజున బాధితులకు అప్పగించడం జరిగింది. సర్వాయిపేట గ్రామానికి చెందిన ఎల్లబోయిన నరేష్ నెల రోజుల క్రితం తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకొని పలిమెల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన పలిమెల ఎస్సై జె రమేష్ వెంటనే స్పందించి సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ బ్లాక్ చేసి సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ని ట్రేస్ చేసి కనుగొని మొబైల్ ఫోనును పోగొట్టుకున్న వ్యక్తికి ఎస్సై చేతుల మీదుగా అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా వ్యక్తులు మొబైలు పోగొట్టుకున్నట్లయితే వెంటనే ఫిర్యాదు చేసినట్లు అయితే వీలైనంత త్వరగా మొబైల్ ను కనుగొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం మండల కమిటి ఏకగ్రీవం

**- మండల అధ్యక్షుడిగా కుర్రె మల్లయ్య**

**- ఉపాధ్యక్షులు గా కత్తుల కొమరయ్య**



**తరిగొప్పుల, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):**
తరిగొప్పుల మండలంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎనిమిది గ్రామాల సర్పంచులు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సర్పంచుల ఫోరం మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొంతగట్టు నాగారం గ్రామ సర్పంచ్ కుర్రె మల్లయ్యను మండల అధ్యక్షుడిగా మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
మండల ఫోరం ఉపాధ్యక్షుడిగా కత్తుల కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా బైకని రమ బాలరాజ్, కార్యదర్శిగా భూక్య ధనుష్, కోశాధికారిగా దండెం శ్రీనివాస్ను ఎన్నుకున్నారు. అలాగే ముఖ్య సలహాదారుగా భూక్య రవి, సభ్యులుగా మంచినీళ్ల రాజు మరియు గుగులోతు లలిత రాజులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు కుర్రె మల్లయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గ్రామాల సమస్యల పరిష్కారానికి సర్పంచుల సమిష్టి కృషితో నిరంతరం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ను సన్మానించిన ఆలయ కమిటీ బాధ్యులు

**చైర్మన్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సన్మానం**

**ఖానాపూర్/డిసెంబర్ 23(ప్రజా జ్యోతి) :**ఖానాపూర్ మండలం ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న, ఉప సర్పంచ్ పెండ్లి రాజు లను స్థానిక శివరామ క్షేత్రంలో మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా



సన్మానించారు. ఆలయ అర్చకుల వేద మంత్రోచ్ఛరణలతో సర్పంచ్, ఉప సర్పంచ్లు స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు వెంకటేశ్వరరావు, సంపత్ రావు, మోహన్ రావు, మాధవరావు, కరుణాకర్, ప్రవీణ్, సంపత్ రావు తదితరులున్నారు.

# ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం

**జిల్లా సహాయ కార్యదర్శి, మండల అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలోని శ్రీ పశు పతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు ధూపదీప నైవేద్య అర్చక సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి మరియు ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం తేదీ, 24/12/2025 బుధవారం స్థలం, తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం హనుమకొండ జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ చర్మ ఆదేశాలతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ప్రతి ధూప దీప నైవేద్య అర్చకుడు తప్పనిసరిగా హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధూపదీప నైవేద్య అర్చక సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ధూపదీప నైవేద్య అర్చకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ కు సన్మానం




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 23:** అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో గణపురం మండలం బుద్ధారం నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన విడిదినేని శ్రీలత అశోక్ పాలకవర్గంతో పాటు ఉప సర్పంచ్ మారవేణి ఐలయ్య వార్డు సభ్యులు లాదల్ల బిక్షపతి,గడ్డం శోభ బిక్షపతి, చేగొండ భాగ్యలక్ష్మి సాంబయ్య, కొవ్వూరి స్వప్న కిరణ్,అచ్చునూరి రజిత సంపత్,బుస రామచంద్ర మూర్తి ఊరడి మురళి,లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ వాదులు గడ్డం సదయ్య దూడపాక శ్రీనివాస్ ఎడ్ల సదానందం లు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శిగా అంబాల అశ్వద్ధామ



**టేకుమట్ల డిసెంబర్ 23 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ మండల కార్యదర్శిగా అంబాల అశ్వద్ధామను నియమించినట్లు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలిపారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాన్ని బలోపేతంచేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని ఎండ కడుతూ ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించాలని అన్నారు.

# ఏసు క్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతాసుభిక్షంగా ఉండాలి

**కుల మతాలకతీతంగా అందరికీ సమాన గౌరవం -అన్ని వర్గాలకు ప్రజలకు ప్రభుత్వం పెద్దపీట**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు -మండల కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 23:** ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని పూర్వపు నలంద ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి లుముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తుందని కులమతాలకతీతంగా వారి మనోభావాలను గౌరవిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మైనార్టీలకు పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు అనంతరం పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి ఏ కుమారస్వామి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్,పాస్టర్ లు బల్గూరి సంపత్ రావు, బల్గూరి సరస్వతి, బత్తుల రవీందర్ ఇంజపెల్లి ప్రభాకర్ పిలిప్, దావీదు, సంసోన్, అబ్రహం, రాజేష్, డేవిడ్ రాజ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడిజిల్లా ఖోఖోటీంకు ఎంపికైన అనిల్




**కొడకండ్ల, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ఏడునూతుల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న సీహెచ్ అనిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో టీంకు ఎంపికైనట్లు పీడీ జి.రజిత తెలిపారు. వరంగల్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం జరిగిన ఖోఖో పోటీల్లో జనగాం జిల్లా తరపున పాల్గొన్న సీహెచ్. అనిల్ ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో టీం ఎంపికయ్యాడని వివరించారు. ఈనెల 30 న వికారాబాద్ తాండూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నాడని ఆమె తెలిపారు. అనిల్ ను ప్రధానోపాధ్యాయుడు యాంకయ్య, భాస్కర్ తదితరులు ఉపాధ్యాయులు అభినందించారు.

# నర్సంపేట మున్సిపాలిటీ 1వ వార్డులో మంచినీటి సమస్యకు చర్యలు



**నర్సంపేట డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో గత 20 రోజులుగా కొనసాగుతున్న కొనసాగుతున్న మంచినీటి కొరతపై మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాలకు మున్సిపల్ యంత్రంగా స్పందించి అధికారులు వార్డులో పర్యటించి లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు మాట్లాడుతూ 15,20 రోజులలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు..

# చెల్పూర్ నూతన సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన

**మున్నూరుకాపు సంఘము నాయకులు**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 23:** గణపురం చెల్పూర్ గ్రామ పంచాయతీ నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కావటి రజిత రవీందర్ మర్యాదపూర్వకముగా కలిసి చెల్పూర్ సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘము కార్యదర్శి గండు రమేష్ పటేల్ గణపురం మండల మున్నూరుకాపు సంఘము అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ దిడ్డి బాలకృష్ణ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కులబందవులు పాల్గొన్నారు.

# విద్యుత్ సవరణ బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవాలి

**బిల్లును నిరసిస్తూ కేటీపీపీలో భారీ నిరసన**




**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 23:** కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని మంగళవారం కాకతీయ ధర్మ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో మధ్యాహ్న భోజన సమయంలో అన్ని సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేటీపీపీ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 22 సంఘాలు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాయి.ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ శీతాకాలం పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా న్యూక్లియర్ బిల్లును ఆమోదించిందో అదేవిధంగా రాబోయే బడ్జెట్ సమావేశాల్లో విద్యుత్ సవరణ బిల్లును 2025 ను కూడా ఏరోజైనా ప్రవేశపెట్టి అవకాశం ఉందన్నారు. ప్రైవేటీకరణ బిల్లును పూర్తిగా విరమించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

